నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం 02
జూన్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# రోగుల ప్రాణాలతో చెలగాటం

**-సంపాదనే లక్ష్యం గా నకిలీ డాక్టర్లు**

**-రోగులకు శాపం గా మారిన కార్పొరేట్ హాస్పిటల్ లు**

**-అధికారుల నిర్లక్ష్యం**

**-ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మెడికల్ మాఫియా**



**నెల్లూరు బ్యూరో చీఫ్, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** నెల్లూరు జిల్లా లో కొందరు ఆర్. ఎం. పి డాక్టర్ లు వైద్యం అనుభవం లేకుండానే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కార్పొరేట్ హాస్పిటల్ ల వ్యవహారం అయితే ఇక చెప్పనవసరం లేదు. కార్పొరేట్ హాస్పిటల్ లలో డాక్టర్ ల వద్ద సహాయకునిగా పనిచేసిన అనుభవం తో ఆ తరువాత వారే స్వంతం గా ఆర్. ఎం. పి. లేదా పి. ఎం. పి. డాక్టర్ గానో క్లినిక్ పేరుతో బోర్డు తగిలించుకొని రోగులను ఆకర్షిస్తూ కొందరు డాక్టర్ లు సంపాదనే ధ్యేయం గా అర్రులు చాస్తున్నారు. ప్రజల ప్రాణాలను పణం గా పెట్టి, లక్షలు సంపాదిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలిసి, తెలియని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు తీస్తు విషయం బయటకు రాకుండా మృతుడి కుటుంబ సభ్యులను రాజకీయ నాయకులతో బేరం పెట్టించడం, వినకపోతే భయపెట్టి ప్రాణం ఖరీదు కట్టించి చట్టానికి చిక్కకుండా దర్జాగా చలామణి అవుతున్నారని పలువురు వ్యక్యానిస్తున్నారు. ఇలా నకిలీ వైద్యుల పాలిట ఎందరో కుటుంబ సభ్యులు తమ వారిని పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇంత జరిగితున్నా కూడా జిల్లా వైద్యాధికారులలో చలనం లేకపోవడం గమనార్హం. వైద్యం వికటించి రోగులు చనిపోవడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. కొందరికి వైద్యం చేసే అర్హత లేకపోయినప్పటికీ వారికి ఉన్న రాజకీయ అండదండలతో అర్హత సర్టిఫికెట్ లు తెచ్చుకొని క్లినిక్ పేరు లతో హాస్పిటల్ లు పెడుతున్నారు. వీరికి తోడుగా డబ్బులు ఆశపడే అర్హత కలిగిన కొందరు డాక్టర్ లు అప్పుడప్పుడు ఆ క్లినిక్ లకు వెళ్లి రోగులకు చికిత్స అందిస్తుంటారు. మరికొందరు ఆర్. ఎం. పి. డాక్టర్ లు అయితే కమిషన్ లకు కక్కుర్తి పడి వాళ్లకు నచ్చిన కార్పొరేట్ హాస్పిటల్ లలో ఉన్న డాక్టర్ ల వద్దకు వెళ్లాలని రెఫర్ చేస్తుంటారు. రోగుల నుండి వైద్య పరీక్షలు పేరు తో అధిక మొత్తం లో డబ్బులు దండుకుంటున్నారనే బహిరంగ రహస్యం. కొన్ని క్లినిక్ లలో అయితే వాళ్లే మందులు కూడా అమ్మి అధిక మొత్తం లో వసూళ్లు చేయడం దారుణమని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లో ఇటువంటివి జరుగుతున్నా కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడం వెనుక వారికి ఎంతో కొంత మొత్తం లో ముడుపులు అందుతున్నాయనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్య శాలలో కోట్లాది రూపాయల నిధులతో పాటు, సదుపాయాలు సమకూరుస్తున్న అక్కడి డాక్టర్ లు, సిబ్బంది నిర్లక్ష్యం కారణం గా ప్రజలు ఆర్. ఎం. పి. డాక్టర్ ల వద్దకు గానీ, కార్పొరేట్ హాస్పిటల్ లను నమ్మి ప్రాణాలు మీదకు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.

## సింహ వాహనంపై ఆది దంపతులు



**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్ )** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సింహ వాహన ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కామాక్షితాయి మల్లికార్జున స్వామి అలంకరించి తిరుచా ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి జొన్నవాడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు శ్రీశైలం రామ్మూర్తి వారి కుమారులు ఉదయకర్తలుగా వ్యవహరించారు. రాత్రి స్వామి అమ్మవార్లను వివిధ పుష్పాలతో అలంకరించి కళ్యాణ మండపంలో సింహ వాహనంపై కొలువు తీర్చారు. వేద మంత్రాలు , మంగళ వాయిద్యాల నడుమ సింహ వాహనోత్సవం అంగరంగ వైభవంగా గ్రామంలోని పురవీధులలో స్వామి అమ్మవార్లు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవారు గ్రామంలోకి వస్తున్న సందర్భంగా మహిళా భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు పట్టి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ ఉత్సవానికి ఉభయ కర్తలుగా జొన్నవాడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కందికట్టు కామేశ్వరరావు వారి కుమారులు, కందికట్టు శివకుమార్, కందికట్టు సుబ్బారావు, కందికట్టు వెంకటరమణయ్య వ్యవహరించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో వి. గిరి కృష్ణపర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నేడు హంస వాహన ఉత్సవం:-** మల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం హంస వాహనం జరుగుతుందని ఈవో గిరి కృష్ణ తెలిపారు. భక్తులు తలవచ్చి స్వామి అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని అలాగే తీర్థ ప్రసాదాలు పోందాలని కోరారు.

## కట్టడి చేయకుంటే కష్టమే..!

**-ఫోన్, టీవీలకు అతుక్కుపోతున్న చిన్నారులు**

**-తల్లిదండ్రులు కట్టడి చేయాలంటున్న నిపుణులు**



**మర్రిపాడు (మేజర్ న్యూస్)**నెల్లూరు ప్రాంతానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి కుమారుడు 10వ తరగతి పరీక్షలు రాశాడు. నాలుగు నెలల కిందట తరచూ తరగతి గదిలో నిద్రపోతుండేవాడు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులను ఆశ్రయించగా.. రోజు రాత్రి 9:30 గంటలకే నిద్రపోతున్నాడని ఆలస్యంగా నిద్రలేస్తుంటాడని సమాధానమిచ్చారు. కొన్ని రోజుల తర్వాత అసలు విషయం బయటపడింది. ఆ విద్యార్థి తన స్నేహితులతో రోజు రాత్రి వేగంగా పడుకొని ఇంట్లో అందరూ పడుకున్నాక అర్ధరాత్రి సమయంలో లేచి ఎక్కువ జామున నాలుగు గంటల వరకు ఫ్రీ ఫైర్ వంటి ఆటలు ఆడుతున్నారని తెలిసింది. ఆ తర్వాత ఉపాధ్యాయులు గెట్టిగా హెచ్చరించడం.. తల్లిదండ్రులు కూడా అప్రమత్తం కావడంతో అలవాటు తప్పింది.

– కావలి ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు విపరీతమైన స్వేచ్ఛ ఇవ్వడంతో రోజంతా ఫోన్ టీవీతోనే కాలక్షేపం చేసేవాడు. వారంలో మూడు నుంచి నాలుగు రోజులు పాఠశాల కూడా వెళ్లేవాడు కాదు.ఏమైనా అంటే పెద్దగా కేకలు వేయడం ఇంట్లో సామాన్లు చిందరవందర చేయడం చేస్తూ తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారిపోయాడు. స్నేహితుల సూచనల మేరకు వేరే పాఠశాలలో చేర్పించారు. అక్కడ ఉపాధ్యాయుల చర్చలతో దారిలోకి

మిగతా 2లో

## కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్ జోన్ గా గుర్తించాం

**- డ్రోన్ కెమెరాలను ఎగరవేయొద్దు**

**-పోలీస్ ఆంక్షలను ఉల్లంఘిస్తే చర్యలు**

**-ప్రియదర్శని కళాశాల వద్ద భద్రత ఏర్పాట్లను**

**పరిశీలించిన ఎస్పీ హాఫీజ్**



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్ జోన్ గా గుర్తించడం జరిగిందని, ఆ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హఫీజ్ హెచ్చరించారు. అదేవిధంగా పోలీస్ విధించిన ఆంక్షలను పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. శనివారం జిల్లా సిబ్బందితో గెలిచి కౌంటింగ్ జరిగే ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ చుట్టు ప్రక్కల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, బారికేడ్ల ఏర్పాట్లు, కనుపర్తిపాడు జడ్పీ హైస్కూల్ నందు పార్టీ అభ్యర్థులు, నాయకుల పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా మూడంచెల భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ యాక్టు 30, 144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగరాదన్నారు. కౌంటింగ్

మిగతా 2లో

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఏపీలో మూడు రోజులపాటు వైన్ షాపుల బంద్

**-జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా మూతపడనున్న మద్యం షాపులు**

**-ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రభుత్వ నిర్ణయం.**

**కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకేనని డీజీపీ వెల్లడి**



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించింది.

జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం షాపులను మూసివేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ వివరించారు.

అదేవిధంగా హెూటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు.

సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## కందుకూరు: పోలీస్ స్టేషన్ కి చేరిన సచివాలయం ప్రేమ



**కందుకూరు (మేజర్ న్యూస్)** కందుకూరు 8 వార్డు సచివాలయంలో పనిచేస్తున్న తనను అదే సచివాలయంలో విధులు నిర్వహించే అడ్మిన్ నమ్మించి మోసం చేశాడని మహిళా ఉద్యోగి పోలీసులను ఆశ్రయించింది. ఆ వ్యక్తి ఆమెతో రెండు ఏళ్ళ పాటు ప్రేమ వ్యవహారం నడిపి పెళ్లి చేసుకోమని అడిగితే మాట దాటేస్తూ.. పెళ్లి చేసుకునేది లేదంటూ చెప్పడంతో చేసేది లేక పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు శుక్రవారం విచారణ చేపట్టారు.

# కట్టడి చేయకుంటే కష్టమే..!

వచ్చి రోజు స్కూలుకు వెళ్తుండేవాడు. దీంతో ఫోన్ టీవీ చూడటం కూడా 75% వరకు నియంత్రించ గలిగారు. చిలిపి చేష్టలతో సందడిగా సాగాల్సిన బాల్యం గతి తప్పుతోంది. పిల్లలు ఎంత సేపు ఎలక్ట్రానిక్ పరికరాలకు అతుక్కుపోతున్నారు. చేతిలో ఫోన్లు ట్యాబులు టీవీ రిమోట్లతోనే రోజులో ఎక్కువ కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో ఈ పరిస్థితి ప్రతి ఇంట్లో కనిపిస్తోంది. దీని ప్రభావం పిల్లల మానసిక శారీరక ఆరోగ్యం పై పడుతోంది. మూడు నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో వీడియో గేమ్లు యూట్యూబ్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడడంపై పెరుగుతున్న ఆసక్తి అనేక అనర్థాలకు కారణమవుతోంది. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చిన్నారుల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించకపోతే వారి భవితకు చేటు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తల్లిదండ్రులకు పిల్లల పెంపకంపై అవగాహన లేకపోవడంతో వారు కోరినవన్నీ ఇస్తూ అతి గారాబం చేస్తున్నారనే విమర్శలు మనస్తత్వ శాస్త్ర నిపుణులు నుంచి వినిపిస్తున్నాయి. మరోవైపు ఇంటికి సమీపంలో ఆడుకునేందుకు అవకాశం లేకపోవడం, కనీసం చదివే విద్యాసంస్థలో కూడా మైదానాలు కరువు అవడంతో పిల్లలు ఆటలకు శారీరక వ్యాయామానికి పూర్తిగా దూరమైపోతున్నారు.

ఫలితంగా సమయం మొత్తాన్ని టీవీలు ఫోన్లతోనే గడిపేందుకు పరిమితం అవుతున్నారు. దీంతో కంటి సంబంధిత సమస్యలతో మానసికంగా గాను అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సాధించి ప్రత్యామ్నాయం చూపకపోతే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్ జోన్ గా గుర్తించాం

కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటం గానీ, సమావేశాలు గానీ నిర్వహించారాదన్నారు.అభ్యర్థులు, ఏజెంట్ల యొక్క వాహనాల నిర్ధారించబడిన స్థలం యందు మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు.

అలాగే అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని (ఎం సి సి) తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఇతర అభ్యర్థులు, ఏజెంట్లతో ఎలాంటి వాగ్వివాదాలకు దిగారాదని, ఏవైనా సందేహాలు వుంటే సంబంధిత ఆర్ ఓతో సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఏజెంట్స్ తప్పనిసరిగా జారీ చేసిన ఐడి కార్డు, అధార్ తీసుకురావాలన్నారు. కేవలం తెల్లకాగితం, బాల్ పెన్ మాత్రమే అనుమతి అని, మొబైల్, ఇంక్ పెన్, వాటర్ బాటిల్, అగ్గిపెట్టె వంటివి ఏజెంట్స్ తీసుకురావద్దన్నారు.ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత గెలుపొందిన అభ్యర్థి వారి మద్దతుదారులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులు వాయించడం, బాణా సంచా పేల్చడం వంటివి పూర్తిగా నిషేధించామన్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, తప్పనిసరిగా పోలీస్ ఆంక్షలను పాటించాలన్నారు.

# యూకే నుంచి 100 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చిన ఆర్బీఐ



**దేశీయంగా బంగారం ధరల నియంత్రణకు ఉపయోగపడనున్న దేశీయ నిల్వలు.**

**బులియన్ మార్కెట్ పటిష్ఠతకు వాడుకునే అవకాశం.**

**ఆర్బీఐ వద్ద 22.10 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వ.....**

**సగానికి పైగా విదేశాల్లో నిల్వ ఉంచిన కేంద్ర బ్యాంక్.....**

**నెల్లూరు (మేజర్ న్యూస్ ).** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో కీలక చర్యకు ఉపక్రమించింది. యూకేలో నిల్వ చేసిన 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని ఆర్థిక సంవత్సరం 2024లో దేశీయ మార్కెట్‌లోకి ఆర్బీఐ తరలించింది. 1991లో 'విదేశీ మారక ద్రవ్య సంక్షోభం' నివారణకు పెద్ద మొత్తంలో బంగారాన్ని ఉపయోగించగా.. తిరిగి మళ్లీ ఇప్పుడే భారీ స్థాయిలో పసిడిని కేంద్ర బ్యాంక్ కదిలించింది. అయితే ఇంత బంగారాన్ని ఆర్బీఐ ఏం చేస్తుంది....? అనేది ఆసక్తికరంగా మారింది. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అందుబాటులో ఉన్న నిల్వలను దేశీయంగా బంగారం ధరలను నియంత్రించేందుకు ఆర్బీఐ ఉపయోగించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (జీఈటీఎఫ్) వంటి పెట్టుబడి సాధనాలకు అధిక డిమాండ్ ఏర్పడేలా చేయవచ్చునని పేర్కొంటున్నారు. అంతేకాదు.. దేశీయంగా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలు అందుబాటులో ఉంటే స్థానిక బులియన్ మార్కెట్‌ను బలోపేతం చేసేందుకు సాయపడుతుందని అంటున్నారు.

**ఆర్బీఐ వద్ద ఎంత బంగారం ఉంది...?**

మార్చి 2024 నాటికి ఆర్బీఐ వద్ద మొత్తం 822.10 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వలు విదేశాల్లోనూ పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' వంటి ఇతర దేశాల బ్యాంకుల్లో పసిడిని భద్రపరిచింది. తాజాగా ఇంగ్లండ్ నుంచి 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని భారత మార్కెట్‌లోకి తరలించడంతో దేశీయ నిల్వ చేసిన బంగారం మొత్తం పరిమాణం 408 మెట్రిక్ టన్నులకు చేరింది. దీంతో దేశీయంగా, విదేశాల్లో ఉన్న బంగారం నిల్వలు దాదాపు సమానం అయ్యాయి. భారత్‌లో నిల్వ ఉంచిన బంగారంలో 308 మెట్రిక్ టన్నులను నోట్ల జారీ కోసం, మరో 100.28 టన్నుల పసిడి దేశీయ బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ ఆస్తిగా ఉన్నాయని గురువారం ఆర్బీఐ విడుదల చేసిన వార్షిక నివేదిక పేర్కొంది. ఇక విదేశాల్లో మొత్తం 413.79 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది.కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ విదేశాల్లో బంగారాన్ని నిల్వచేయడానికి పలు కారణాలు ఉన్నాయి. చారిత్రాత్మకంగా చూసుకుంటే.. 1990-91లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం నివారణకు భారత్ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్'కు తాకట్టు పెట్టి 405 మిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకుంది. అయితే ఈ రుణాన్ని నవంబర్ 1991 నాటికి తిరిగి చెల్లించింది. అయితే అప్పటి రవాణా కారణాల రీత్యా బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ఆర్బీఐ వెనుకడుగు వేసింది. దీంతో యూకేలోనే ఉంచాలని నిర్ణయించింది. మరోవైపు విదేశాలలో నిల్వ చేసిన బంగారాన్ని సులభంగా ట్రేడింగ్ చేసుకునే అవకాశం ఉండడం, ఎక్స్ఛేంజ్‌లు, లాభాల స్వీకరణ కూడా సులభంగా ఉండడంతో అప్పట్లో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దాంతో అప్పటినుంచి అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేసి విదేశాలలోనే నిల్వ చేయడం మొదలుపెట్టింది.

అయితే విదేశాలలో బంగారాన్ని నిల్వ చేయడం ప్రమాదకరమనే విషయాన్ని ఆర్బీఐ ఇటీవలే గుర్తించింది. ముఖ్యంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో విదేశాల్లో బంగారం నిల్వలు అంత క్షేమం కాదని భావించింది. ఇటీవల ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పాశ్చాత్య దేశాలు తమ బ్యాంకుల్లో నిల్వ ఉన్న రష్యన్ ఆస్తులను స్తంభింపజేయడాన్ని ఆర్బీఐ క్షుణ్ణంగా గమనించింది. విదేశాలలో నిల్వ ఉన్న ఆస్తుల భద్రతపై ఆందోళన చెందిన ఆర్బీఐ.. యూకే నుంచి బంగారాన్ని స్వదేశానికి తరలించేందుకు నిర్ణయం తీసుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కోవూరు నియోజకవర్గం

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



**విడవలూరు మేజర్ న్యూస్.**మండలంలోని పలు గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముఖ్యంగా తీర ప్రాంతమైన రామచంద్రపురం లోని గిరిజన కాలనీ సమీపంలో వెలసి ఉన్న భారీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆకు పూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమానికి మత్స్యకార నాయకుడు ఆవుల వాసు మరియు ఆవుల సంధ్య దంపతులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కాపులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకుడు ఆవుల వాసు మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీన విడుదల ఎన్నికల ఫలితాలు కోవూరు టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు అఖండ విజయం సాధించాలని ఆయన కోరుకున్నట్లు వెల్లడించారు. అలాగే విజయముతో టీడీపీ అధికారలోకి రావాలని పూజలు చేశారు. దీంతోపాటు వేమీరెడ్డి ప్రశాంతి రెడ్డి మంత్రి కావాలని కూడా ఆయన కోరుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో బాషా యూత్ ఫౌండేషన్ సంస్థ చైర్మెన్ వన మాల జనార్దన్, కోవూరు నియోజకవర్గం బీసీ మత్స్య కార టీడీపీ నేతలు చిన్ని బాబు, కటారి సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, బాను,ఆలయ నిర్వహకులు నరసయ్య, భక్తాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## తరగని వనరులు... తల్లిదండ్రులు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** అమ్మానాన్నలు పిల్లలకు జీవితకాల సంతోషాన్నిచ్చే తరగని వనరులని, వారి రుణాన్ని ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే, నాన్న జీవితాన్ని పిల్లలకు ఇస్తారని తెలిపారు. సంస్కృతి- సాంప్రదాయాలు, ఉన్నతమైన వ్యక్తిత్వం, క్రమశిక్షణ తల్లిదండ్రుల నుండే పిల్లలు నేర్చుకుంటారన్నారు. సమాజ సేవ,మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, చక్కటి బాంధవ్యాలు కలిగి ఉండడం నేటి ఆధునిక కాలంలో పిల్లలకు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి కే.మంజులత, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విరామ బైబిల్ తరగతులు.



**విడవలూరు మేజర్ న్యూస్.**మండలంలోని దండిగుంట గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విరామ బైబిల్ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా దైవ సందేశకులు మాట్లాడుతూ వేసవి సెలవులు చిన్నారులకు ప్రత్యేకంగా బైబిల్ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు ఈ తరగతులలో విద్యార్థులకు మంచి నడవడికతో పాటు విద్యాబుద్ధులను పెద్దలతో గౌరవంగా నడుచుకునే బాధ్యతను గుర్తు చేయటం జరిగిందన్నారు. అలాగే ఈ మూడు రోజులు చిన్నారులకు వివిధ నృత్యాలు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని సోమశిల ఉప్పలపాడు అనంతసాగరం వెంగంపల్లి రేవూరు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమశిల లోని కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సొట్టు చంద్రమౌళి శర్మ ఆంజనేయస్వామి మూలవిరాట్ కు అభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులచే ప్రత్యేక అలంకారం చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదానాల కార్యక్రమం జరిగింది.

# ఇంటర్నెట్‌తో ఘరానా జూదం తరహా మోసాలు

## -దృష్టి సారించాలి నిఘావర్గాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆండ్రాయిడ్ ఫోన్ ఉందంటే వివిధ సమాచారాలు పొందడం, ఇతరులకు చేరవేయడం తదితర పరిణామాలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అందరూ భావిస్తుండడం, అత్యధిక శాతం మంది ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లనే వినియోగిస్తుండడం తెల్సిందే. కాగా పొద్దస్తమానం రకరకాల కంపెనీలకు చెందిన అనేక మెసేజ్‌లు వస్తుంటాయి. వాటిలో ఏదేని సమాచారం అయితే పర్వాలేదు కానీ పలువురిని ఆకర్షింపజేసే మెస్సేజ్‌లతో విసుగుచెందడం, కొందరైతే మోసపోతుండడం, నష్టపోతుండడం కొనసాగుతుంది. ఈలాంటి ఇంటర్నెట్ మెస్సేజ్‌లు కేంద్రప్రభుత్వ చిహ్నం, రిజర్వుబ్యాంకు, వివిద జాతీయ బ్యాంకుల చిహ్నంతో ఉంటుండడంతో సునాయాసంగా మోసపోయే పరిస్థితి కలుగుతోంది. మీఫోన్ నెంబర్ విజేతగా ఎంపికైనందున జాక్‌పాట్, లేదా స్పిన్నర్స్ గేమ్‌లు ఆడడంద్వారా అత్యంత విలువైన బహుమతులందుకోవచ్చని మెస్సేజ్‌లు వస్తుంటాయి. మీరు 10నిముషాల్లో ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా కోటి రూపాయల వరకు రుణసౌకర్యం అంటూ ఇబ్బడిముబ్బడిగా మెస్సేజ్‌లు వస్తుంటాయి. కొందరైతే తమ అవసరాన్నిబట్టి ఆ మెసేజ్‌ల్లో సూచించిన ప్రకారం అనుసరించడం, వారు సూచించిన విధంగా నగదు చెల్లించి చివరకు మోసపోవడం జరుగుతోంది. అదీగాక ప్రముఖ బ్యాంకుల చిహ్నాలతో ఫోన్‌నెంబర్లు వాట్స్‌యాప్‌లో కన్పించడం, అది బ్యాంకుదేనని భావించి పలువురు ఏదేని మార్పులు,చేర్పులకు ఫోన్‌చేయడం, ఓటిపి నెంబరు అడిగితే




చెప్పడం, మరుక్షణానికల్లా వారి ఖాతాల్లోని నగదును లక్షలాదిరూపాయలుగా కాజేయడం జరుగుతోంది. ఇటీవలనే ఇలాంటి సంఘటనలు ఆత్మకూరులో ఐదారు జరిగాయి. ఆరా తీస్తే ఇతర రాష్ట్రలనుండి మోసం జరిగినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి గుర్తింపుకలిగిన చిహ్నాలతో మోసగించేవారిని నిఘావర్గాలు దృష్టిసారించి గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సబ్‌జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని సబ్‌జైలును శనివారం నెల్లూరు జిల్లా జడ్జి సి.యామిని పరిశీలించారు. సబ్‌జైల్లో మౌళికవసతులు, భోజన ఏర్పాట్లు తదితరాలను ఆమె నిశితంగా పరిశీలించారు. రిమాండ్ నిందితులతో ఆమె మాట్లాడారు. ఏదేని సమస్యలున్నాయా అనే అంశాలను గురించి కూడా ఆమె మాట్లాడారు. ఈకార్యక్రమంలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి కె.వాణి, స్థానిక సీనియర్ సివిల్‌జడ్జి బి.రాజేష్, జూనియర్ సివిల్‌జడ్జి ఎల్.జగదీష్, సబ్‌జైలు అధికారులు, కోర్టు ఉద్యోగిని పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి గెలుపుకు దర్గా లో ప్రార్థనలు.



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి లు ఘన విజయం సాధించాలని ఏఎస్ పేట దర్గాలో షావుకారులు, వైసీపీ నాయకులు ఎంఎ రియాజ్, ఎంఎ సలీంల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరు హరి, వైసీపీ నాయకులు ఎంఎ అజర్, షారుక్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ సమిష్టిబాధ్యతగా భావించాలి -కమీషనర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ సమాజంలో అందరూ సమిష్టి బాధ్యతగా భావించాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అభ్యుదయ మహిళామండలి అధ్యక్షురాలు జె.జయలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కమీషనర్ ప్రారంభించి ప్రసంగించారు. పర్యావరణాన్ని మొక్కలు పరిరక్షంచగలవని, అందుకుగాను అన్నివర్గాల వారు విరివిగా మొక్కలు నాటాలని, స్వచ్ఛంద సంస్థల వారు మొక్కలు నాటే కార్యక్రమాలను అధికంగా నిర్వహించడంతోపాటు అందరిని ప్రోత్సహించాలని కమీషనర్ సూచించారు. ఈ దపా ఎండలు తీవ్రంగా ఉన్నాయని,భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఇంకా అధికంగా చోటుచేసుకునే పరిస్థితి ఉంటుందని, పునరావృతం కాకుండేలా సమాజంలో అన్నివర్గాల వారు విరివిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పెంచాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వస్తువులు కూడా పర్యావరణానికి చేటు అని, అందరూ అవగాహన పెంపొందించుకొని తగిన చైతన్యంతో ప్లాస్టిక్ వినియోగం నిరోధించాలని, విరివిగా మొక్కలు నాటాలని ఫజులుల్లా కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఇలు జూపల్లి ప్రసాద్, వరలక్ష్మి, ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్, మెప్మా ఏవో జి.మాధవి, సిబ్బంది తేజ, ప్రశాంతి, మున్సిపల్ సిబ్బంది సుభహాన్, రఫి, నాయబ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా... వృధా కాకుండా చూడండి



## ఎంపీపీ సంపూర్ణమ్మ

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండలంలోని గ్రామాల్లో మంచినీటి ఇక్కట్లు లేకుండా, నీటి వృధా కాకుండా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ పెయ్యల.సంపూర్ణమ్మ కోరారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. మొక్కుబడిగా జరిగిన సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు, కొందరు మండల అధికారులు గై హాజరయ్యారు. మండలంలో ఇప్పటివరకు జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై, భవిష్యత్తులో చేపట్టబోవు పనులపై ఆయా శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారి 15 రోజులు కు ఒకసారి రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని పంచాయతీ కి విన్నవించారు. ఎంఈఓ కాటంరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఈసారి 93% పదవ తరగతి పరీక్షా ఫలితాలు సాధించామని, పాఠ్య, నోటు పుస్తకాలను నాలుగో తేదీ కల్లా అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తామని తెలిపారు.రెండోసారి బోర్ల కింద సాగు చేసుకు నే రైతాంగం ఒక ఎకరాకు మించి పైరు పెట్టరాదని, నీటి సమస్య తలెత్తుతుందని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మండల ప్రజలు అత్యవసర పనులకైతే తప్ప ఎండలో తిరగరాదని ఎంపీడీవో తాజ్ మసురూర్ సూచించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ఈ ఆర్థిక సంవత్సరానికి పూర్తి అయ్యాయని, నూతన పనులకు పంచాయతీ తీర్మానాలు జరగాల్సి ఉందని ఏపీవో దయాసాగర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, కార్యదర్శులు, సర్పంచులు, నాలుగు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు







## -ఘనంగా కళ్యాణోత్సవం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరుముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బైపాస్‌రోడ్డు(హనుమాన్‌జంక్షన్) వద్ద వెలసియున్న శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం, ఆలయం వద్ద శనివారం హనుమజ్జయంతి వేడుకలను ఆలయ వ్యవస్థాపకధర్మకర్త ఏటూరు సుధాకర్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీఅభయాంజనేయస్వామిసువర్చలాదేవిల కళ్యాణోత్సవాన్ని అర్చకుల వేదమంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా కోలాహలంగా నిర్వహించారు. దాదాపు 60అడుగుల విగ్రహం,ఆలయం కూడా నిర్మించి ఉండగా ప్రతి నిత్యం భక్తులు అధికంగా , మంగళవారంనాడు అత్యధికంగా పాల్గొంటూ అశేషభక్తజనాధరణ పొందుతున్న ఈఆలయం దశాబ్దకాలంగా దినదినప్రవర్ధమానమవుతోంది.. కాగా శనివారం హనుమజ్జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 5నుండి5.45గంటలవరకు పంచామృతాభిషేకం, 6నుండి7గంటలవరకు సహస్రనామపూర్వక ఆకుపూజ, 7నుండి8గంటలవరకు హనుమన్‌చాలీసాపారాయణం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం8గంటలనుండి 9గంటలవరకు ఆత్మకూరు పట్టణంలోని పంటవీధినుండి పవనముడిదారుల శోభాయాత్ర, నిర్వహించగా ఆలయంలో శ్రీ అభయాంజనేయస్వామి సమేత సుర్చలాదేవిల కళ్యాణమహోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ ఉభయకర్తలుగా ఆలయన ధర్మకర్తలైన ఏటూరు సుధాకర్‌రెడ్డితీర్థకుమారి దంపతులు, ఏటూరు అశోక్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. అర్చకుల వేదమంత్రాలతో ఈ కళ్యాణోత్సవం వీనులవిందుగా జరిగింది. 12గంటలనుండి రాత్రి 11గంటలవరకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. సాయంత్రం 5.30నుండి 6.30గంటలవరకు 60అడుగుల అభయాంజనేయస్వామివారికి పాలాభిషేకం, 6.30నుండి 7.30గంటలవరకు అభయాంజనేయస్వామివారికి ఆకుపూజ, 9గంటలనుండి10గంటలవరకు స్వామివారికి పల్లకిసేవ, రాత్రి 10గంటలనుండి గుండాలపెంచలరెడ్డి బృందంచే పండరిభజనలు , తెల్లవారురఘామున బాణాసంచాకాల్చడం, అగ్నిగుండప్రవేశం,పదచలనం కార్యక్రమాలు సుదాకర్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సుధాకర్‌రెడ్డి స్వామి పర్యవేక్షణలో అర్చకులు కృష్ణమూర్తిస్వామి,అభయాంజనేయ స్వామి భక్తబృందం ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు విరివిగా హాజరై స్వామి,అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఇంచార్జ్ ఎంఈఓ గా జానకిరామ్



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం ఇంచార్జ్ ఎంఈఓ 1 గా జానకిరామ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటివరకు ఎం. బాలకృష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి విరమణ చేశారు. ఈ నేపథ్యంలో సంఘం ఎంఈఓ గా పనిచేస్తున్న జానకిరామ్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం బాధితులు చేపట్టారు. ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్సీ, సిబ్బంది ఆయనకు సాదర స్వాగతం పలికారు. మండల విద్యాశాఖ అధికారిగా తన వంతు కృషి చేస్తానని జానకిరామ్ తెలిపారు.

## చుంచులూరులో హనుమాన్ జయంతి



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో శనివారం అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను గ్రామస్తులందరూ కలసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వివిధ రకాల అభిషేకాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచులూరు మరియు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని,పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదములు స్వీకరించారు. పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా జొన్నా సత్యనారాయణ కుటుంభసభ్యులు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఉభయకర్తలుగా దువ్వూరు జయదేవ్ కుటుంభసభ్యులు వ్యవహరించారు.

## ఎన్నికల విజయోత్సవ ర్యాలీలు చేయరాదు

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పార్టీల నాయకులు ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పైన, కౌంటింగ్ రోజున బహిరంగంగా అనుమతి లేకుండా విజయోత్సవ సంబరాలు, ర్యాలీలు చేయరాదని అనంతసాగరం సోమశిల ఎస్సైలు సూర్య ప్రకాశ్ రెడ్డి, సుబ్బారావు లు విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ రోజు నాడు ఎక్కడ కూడా నలుగురికి మించి గుమికూడారాదని, సెక్షన్ 144, సెక్షన్ 30 అమలులో ఉంటాయని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఓ ప్రకటనగా తెలిపారు. ఎన్నికల నియమావళిని, నిబంధనలను, హెచ్చరికలను ఉల్లంగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు

# ఘనంగా హనుమాన్ జయంతి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు మండలంలోని అనుమసముద్రం పెద్దభిపురం చిరమణ తదితర గ్రామాల్లో హనుమాన్ విగ్రహాల వద్ద వివిధ రకాల అభిషేకాలు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయాల వద్ద ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గం

# భానుడి ప్రతాపంతో ప్రజలు విలవిల



## పగలు ఒక్క పూత రాత్రులు కరెంటు కోత

**వింజమూరు మేజర్ న్యూస్** ఏప్రిల్ మే నెలలో భానుడి ప్రతాపం తీవ్రంగా ఉండగా ప్రస్తుతం జూన్ మాసం వచ్చినప్పటికీ ఎండలు తగ్గకపోవడం దానికి మరింత తీవ్ర రూపం దాల్చి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి కొన్ని ప్రాంతాలలో సుమారు 46, 47 డిగ్రీలు ఎండ తీవ్రతను సూచిస్తుండగా మరికొన్ని ప్రాంతాలలో 42, 43 డిగ్రీలు సూచిస్తున్నాయి వింజమూరు మండలంలో సుమారు 44 డిగ్రీలు ఎండలు ఉండగా ప్రజలు ఉక్క పోతతో అల్లాడుతున్నారు చిన్నారులు సైతం ఎండ వేడిమికి తారలేక ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా వృద్ధులు అనారోగ్యానికి గురైన వారు ఈ ఎండ తాపానికి తట్టుకోలేక అల్లాడిపోతున్నారు ఏదైనా పని మీద బయటకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉంది కేవలం సూర్యోదయం నుండి తరువాత గంటకాలానికే భానుడు మండిపడడం ఎండ తాపం తీవ్రం కావడం జరుగుతుంది సాయంత్రం ఐదు గంటల సమయం అయినా కూడా ఎండ వేడిమి తప్పడం లేదు ఏ విధమైన పరిస్థితులలో కార్మికులు కర్షకులు తమ తమ పనులను చేసుకోలేక అల్లాడిపోతున్నారు అదేవిధంగా రైతన్నలు తమ పంటలు సాగు చేసుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న బోరు బావుల్లో సైతం ఈ ఎండలకు నీరు అడుగంటిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా రుతుపవనాలు కూడా ముందుగానే వస్తున్నాయని వాతావరణ శాఖ తెలియజేయడంతో ప్రజలు వర్షాలు కురుస్తాయని ఈ ఎండ తాపం నుంచి ఉపశమనం పొందచ్చనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఇక మూడో నాలుగు రోజులు ఈ విధమైన పరిస్థితి ఉంటుందని ప్రజలు ఆవేదన గురవుతున్నారు ఒక మోస్తారు వర్షాలు కురిస్తేనే తప్ప ఈ తాపం చల్లారని ప్రజలు భావిస్తున్నారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన కోదండ రాముడు





**వింజమూరు మేజర్ న్యూస్**కలిగిరి మండలం బట్టువారిపాలెం గ్రామంలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శ్రీ జీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామి హనుమంత వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు ముందుగా స్వామివారికి అమ్మవారికి ఉదయాన్నే పాలాభిషేకం జరిపించారు తదుపరి స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి తీర్థ ప్రసాద వితరణ గావించారు మధ్యాహ్నం ఉభయ దాతల నిర్వహణలో గొప్ప అన్నదాన కార్యక్రమాలు జరిపించారు రాత్రికి అన్నదాన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాట ప్రదర్శన జరిగింది మహిళలు అధికంగా పాల్గొని కోలాట ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది అనంతరం స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా సుగంధ పరిమళ పుష్పం మాలలతో అలంకరించి హనుమంత వాహనంపై అధిష్టింప జేశారు స్వామివారి అమ్మవారి దివ్య మంగళరూపాన్ని భక్తుల కనులారా తిలకించి కాయ కర్పూరం చెల్లించి ముక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను ఉభయ దాతలు పర్యవేక్షించారు

## 4వ తారీఖున కౌంటింగ్ కు వెళ్లేవారు ఎవరు కూడా ముందురోజు ఆల్కహాల్ తీసుకోకూడదు,

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**




4వ తారీఖున కౌంటింగ్ కు వెళ్లేవారు ఎవరు కూడా ముందురోజు ఆల్కహాల్ తీసుకోకూడదు, ఎందుకంటే కౌంటింగ్ రోజు ఉదయం ఆల్కహాల్ తీసుకున్నారా లేదా అనేదానికోసం బ్రీత్ అనలైజెర్ టెస్ట్ చేసి ఆల్కహాల్ తీసుకున్నట్లు తెలితే కౌంటింగ్ కు అనుమతించరు, కౌంటింగ్ వెళ్లే ఏజెంట్స్ అందరు తగిన జాగ్రత్తలు తీసుకోగలరు.

## కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**చమురు సంస్థలు ఇవాల్టి నుంచి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను రూ.72 మేర తగ్గించాయి. దీంతో హైదరాబాద్లో 19 కేజీల సిలిండర్ ధర రూ.1,903కు చేరింది. డొమెస్టిక్ సిలిండర్ రేట్లలో ఎలాంటి మార్పు లేదు. 14.2 కేజీల సిలిండర్ ధర రూ.855 వద్ద కొనసాగుతోంది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి శివారు ప్రాంతంలో దుర్గం పల్లి వెళ్లే మార్గంలో హనుమాన్నాల మండల పరిధిలోని కుర్రపల్లి కాశినాయన గడ్డ వద్ద వెలిసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు అనంతరం కాయ కర్పూరం అందజేసి హెూమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసదాలు అందజేశారు ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు స్థానికులే కాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు

## దుర్భసలాడిన కేసులో వ్యక్తికి రెండేళ్లు జైలు శిక్ష

**ఉదయగిరి మేజర్ న్యూస్** మండల పరిధిలోని జిఅయ్యా వారి పల్లి పోలింగ్ కేంద్రంలో 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా హెూం గార్డును దూర్భసలాడిన కేసులో పెరుమాళ్ళ తిరుపతయ్యకు రెండేళ్లు జైలు శిక్ష విధిస్తూ ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి అంజయ్య శనివారం తీర్పునిచ్చినట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు వివరాల మేరకు 2019 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జీ అయ్యవారిపల్లి పోలింగ్ కేంద్రంలో మహిళా హెూంగార్డు పార్వతి విధుల్లో ఉన్నారన్నారు దేకూర్ పల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ తిరుపతయ్య మద్యం సేవించి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడంతో పాటు హెూంగార్డు ను దుర్భసలాడినెట్టడం జరిగిందన్నారు ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదు అయిందన్నారు విచారణలో నేరం రుజువుగా కావడంతో న్యాయాధికారి తిరుపతయ్యకు రెండేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు

## కౌంటింగ్ పై ఏజంట్లకు అవగాహన



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఈనెల 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ పై స్థానిక తహసీల్దారు కార్యాలయంలో కౌంటింగ్, ఎన్నికల, అభ్యర్థుల ఏజంట్లకు ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్ కు మార్, ఏఆర్వో నెహ్రూబాబులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఏజంట్ ఆ టేబుల్ వద్దే ఉండాలన్నారు. కౌంటింగ్ పూర్తయి ఫలితాలు వచ్చేంతవరకు ఏజంట్లను బయటకు పంపడం కుదరన్నారు. మద్యం సేవించి కౌంటింగ్ కేంద్రంలోకి రాకూడదన్నారు. ఎన్నికల కమీషన్ నిర్ణయ మేరకు పోస్టల్ బ్యాలెట్ల ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ల ఓట్లను ఏలా కౌంటింగ్ చేస్తారో వివరించారు. ప్రతిఒక్కరు ఎన్నికల నియమనిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ వెంకటరమణ, ఉదయగిరి, కలిగిరి సీఐ లు వేల్పుల గిరిబాబు, ఫిరోజ్, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, మాస్టర్ ట్రైనర్ సమీవుల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దుత్తలూరు మేజర్ న్యూస్.**మండలంలోని వెంకటంపేట గ్రామ రోడ్డుపై వెలసి ఉన్న శ్రీవీరాం జనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలను వైభవంగా నిర్వహిం రారు ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారికి అభిషేకం, హెూమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నదానంతోపాటు.. పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయాకర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కావలి నియోజకవర్గం

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐ,సి,డిఏ,స్ అధికారులు.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలంలో బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐ,సి,డిఏ,స్ అధికారుల. బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాల తిప్పలో బాల్య వివాహం జరుగుతుందని స్థానికులు జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చిన సమాచారం మేరకు శనివారం సాయంత్రం బోగోలు మండల ఐ,సి,డిఏ,స్ పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి బిట్రగుంట పోలీసులు సాకారంతో బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. బోగోలు లోని ఆర్,సీ,ఎం చర్చ్ లో వివాహం జరుగుతుందని తెలుసుకున్న సమాచారంతో అక్కడకు వెళ్లి వివాహాన్ని నిలుపుదల చేశారు. పెళ్లికూతురు పెళ్లి కొడుకు తల్లిదండ్రులకు పోలీసుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి మేజర్ అయ్యేంతవరకు వివాహం చేయబోమని లికిత పూర్వకంగా హామీ తీసుకున్నారు. పై కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త అనూష, బిట్రగుంట పోలీస్ సిబ్బంది వధూవరుల బంధువులు ఉన్నారు.

## కల్వర్టు వద్ద ఆందోళనకరం


**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట ప్రాంతంలో రెండు కల్వర్టులు ఆందోళనకరంగా ఉన్నాయని అనాదిగా అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా ఏమాత్రం స్పందించడం లేదు. ఈకల్వర్టులకు అంచుల గోడలు లేకపోగా అంచుల్లో శ్లాబ్ కూడా దెబ్బతిని ఉంది. రాత్రివేళ ద్విచక్రవాహనకారులు మరింతగా ఆందోళన చెందుతున్నారు. తరచూ ద్విచక్రవాహనాల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఆందోళనకరంగా ఉన్నాయని నాలుగేళ్ళుగా పదేపదే అధికారుల దృష్టికి తెస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంతటి ఆందోళనకరమైన అంశాల గురించి కూడా పట్టించుకొనకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం అధికారులకు, పాలకులకు తగునా, ఇది పెద్ద వ్యయంతో కూడిన పనా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సివిఆర్ రామలింగాపురంలో హనుమాన్ జయంతి వేడుకలు.



**ముత్తుకూరు ,జూన్ 1 ( మేజర్ న్యూస్ )** సివిఆర్ రామలింగాపురం గ్రామంలో శనివారం రాత్రిలో హనుమాన్ జయంతి మహోత్సవంలో భాగంగా వీరాంజనేయ స్వామి ఆలయం నందు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఆలయ వ్యవస్థాపకులు, కార్యక్రమం నిర్వహిస్తున్న ఎల్లం గారి రమణయ్య, మస్తానమ్మ దంపతులు కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభిషేకం, తమలపాకులు పూజ, అర్చన, తీర్థ ప్రసాదాల పంపిణీ జరిగింది. స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణ తో స్వామి ఆలయం కళకళలాడింది. అదేవిధంగా భక్తులు హరే రామ రఘురామ హరే అంటూ 108 సార్లు పారాయణం చేశారు. భజన కార్యక్రమాల తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీసుకుని తీర్థ ప్రసాదాలు పొందారు. అదేవిధంగా చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. దాతలుగా పందిళ్ళపల్లి హేమంత్ రెడ్డి ( శ్రీ కామాక్షి లాజిస్టిక్ ట్రాన్స్ పోర్టు) షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వేమిరెడ్డి రమేష్ రెడ్డి సంయుక్తంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ అఫైర్స్ – జాతీయం



- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్-విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రిష్ఠి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తర గతి ప్రజల కరెంటు బిల్లుల ఖర్చు తగ్గడమే కాకుండా, భారత దేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధం అవుతుంది.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్య క్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- 18వ లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 96 కోట్ల మందికి పైగా పౌరులు ఓటేసేందుకు అర్హులుగా ఉన్నారు. వీరిలో 47 కోట్ల మంది మహిళలు, 18 లక్షల మంది దివ్యాంగులు. ఉన్నారని, మొత్తం ఓటర్లలో 1.73 కోట్ల మందికి పైగా 18-19 ఏండ్ల వయస్కుల వారేనని ఎన్నికల సంఘం పేర్కొన్నది.
- బిహార్‌లో జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మి దోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధ న్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్ మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్ల కు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమ కారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరా బాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్‌ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక య్యారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయననుగవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోస క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వాహనాల నంబరు పేట్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణిం చడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచిం చడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వ విజేతలుగా నిలిచింది.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.




- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్కండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహరాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతం లో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి'ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమా రుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు. ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం.

సూర్య
ఆదివారం02 జూన్ 2024

# మంత్రసిద్ధికి....ఉపాయాలు

**నెల్లూరు (మేజర్ న్యూస్ )విధి విధానంగా మంత్రపుశ్చరణం చేసినా మంత్రం సిద్ధింపకుండా ఉంటే తిరిగి మళ్లీ ఆ మంత్రాన్ని పురశ్చరణ చేయాల్సిందే.జన్మాంతరార్జిత పాపములు ( అంటే పూర్వ జన్మ లో చేసిన పాపం , తల్లి తండ్రుల నుండి వచ్చిన పాపం , ఈ జన్మలో ఇది వరకు నువ్వు చేసిన పాడు పనులు ) మంత్రసిద్ధికి రకరకాల ఆటంకం కలిగిన తిరిగి మళ్లీ పురశ్చరణ చేయాల్సిందే. ఈ విధంగా మూడు సార్లు ( అంటే ఆ మంత్రాన్ని మూడుసార్లు పురశ్చరణ చేయాల్సిందే ఒక వేళ ఈ మూడు సార్లు పురశ్చరణ చేసినా కూడా ఆ మంత్రాం సిద్ధించక పోతే .. తంత్ర శాస్త్రం 7 రకాల ఉపాయాలు ( పరిష్కార మార్గాలు చూపుతోంది ) అవి ఈ కింది గమనించండి .**



1. భ్రామణము.....కర్పూరం , గంధం , కూంకుమ మొదలైన రసముల మిశ్రమాలతో ఒక వాయు బీజం ( యం ఆనే బీజం ) ఒక మంత్రాక్షరము , మరోక వాయుబీజం , మంత్రమందలి రెండవ అక్షరం అనువిధాముగా మంత్రం యందలి అన్ని అక్షరాలను వాయు బీజాన్ని సంపుటితో వ్రాయాలి . అలా పూర్తి మంత్రాన్ని వ్రాసిన యంత్రముని విధి విధానాలతో ధూప దీప నైవేద్యాలు సమర్పించి పూజించి జపం , హెూమం , బ్రాహ్మణ భోజనం చేసి , వారికి తగిన దానం చేయాలి .. ఈ విధానాన్ని భ్రామణం అని తంత్ర శాస్త్రం చెబుతోంది . తర్వాత మంత్ర పురశ్చరణ చేసిన వేగంగా సిద్ధి కలుగును .

**2 . రోదనం....**

వాగ్భిజం ( అంటే ఐం ) తో సంపుటి ( సంపుటి అంటే కలపడం ) సంపుటి చేసిన మూల మంత్ర జపం ఈ విధానాన్ని రోదనం అని శాస్త్రం చెబుతోంది ..

**3 . వశీకరణం.....**

అలక్తకము ( లక్క ) రక్తచందనము , కూట , దత్తూరబీజములు , మణిశిలలను మిశ్రమం చేసి భూర్జపత్రపత్రం పై లేదా ఓ రాగి రేకు పై మంత్రాన్ని లిఖించి సాధకుడు తన కంఠమున ధరించిన వశీకరణ అని శాస్త్రం చెబుతోంది.

**4 . పీడనం.....**

అధరోత్తయోగముతో మంత్రజపం , అధరోత్తర స్వరూపిణియగు దేవతా పూజను చేయాలి .. ఆ తర్వాత జిల్లేడు పాలతో మంత్రాన్ని లిఖించి దానిని హెూమం చేయాలి . ఇది పీడనం అంటారు .

**5 . పోషణం....**

వధూబీజము ( స్త్రీం) అనే బీజం తో మూల మంత్రాన్ని సంపుటి చేసి మంత్రజపం చేసి , ఆవుపాలతో ఆ మంత్రాన్ని వ్రాసిన చేతికి కట్టుకొనుట పోషణం అంటారు .

**6 . శోషణం.....**

వాయు బీజం ( యం) అనే బీజం తో ఆ మంత్రాన్ని సంపుటి చేసి జపించి యజ్ఞభస్మంతో రాగి పత్రముపై మూల మంత్రాన్ని వ్రాసి కంఠమున ధరించడాన్ని శోషణం అంటారు .

**7. దాహానము.....**

మంత్ర యందలి వర్ణములతో అగ్ని బీజం ( రం) అనే బీజాల్ని జోడించి జపం చేసి ఫలాశ ( మోదుగ ) విత్తనముల నుంచి తీసిన తైలం తో మంత్రాన్ని లిఖించి కంఠమున ధరించే ప్రక్రియ ను ధాహానం అంటారు .

ఈ ఏడు ( 7 ) రకాల ఉపాయాలనూ అనుసరించాలని నియమం లేదు .. ఏదో ఒక ఉపాయం తో ఆ మంత్రం సిద్ధించనప్పుడు రెండవ ఉపాయం , అప్పుడు కూడా సిద్ధి కలుగుక పోతే మూడవ ఉపాయం ఇలా క్రమం తప్పకుండా చేయవలసిన అవసరం ఉంది .. ఈ ఉపాయాల ద్వారా తప్పకుండా మంత్రం సిద్ధిస్తుంది అని ఎన్నో మంత్ర శాస్త్ర గ్రంథాలు , ఎంతో మంది సిద్ధి పొందిన మహానుభావులు వారి అనుభవం ద్వారా తెలియజేశారు .
ఇప్పుడు ఉపాసన చేస్తున్న మంత్రం సిద్ధించిందా...!లేదా....? అని ఎలా తెలుసుకోవచ్చునో చూద్దాం....

**సాధకుడికి మనసు, మంత్రం**

....దేవతా.....ఈ మూడు వేరు వేరు గా తోస్తూ ఉంటుంది . అయితే పురశ్చణాది క్రియల ద్వారా ఈ త్రిపుటి ( అంటే మనసు – మంత్రం – దేవత ) అనే భావన నశించి , ఈ మూడు తన ఇష్ట దైవ రూపంగానే భాసిస్తుంది .. ఈ స్థితిలో సాధకుడు , సాధన , సాధ్యం ( సాంధించదలచినది ) అనే మూడింటిలో భేదం కనబడదు.... !అలాంటి ఏకత్వ సిద్ధి లభించినప్పుడు సాధకుని లో రోమాంచితము ( వెంట్రుకలు నిక్కబొడుచుకు ఉంటాయి ) స్తబ్ధత ఏర్పడతాయి . అతని కంటి నుంచి ప్రేమాశ్రువులు ( ఆనందబాష్పాలు ) శ్రవిస్తాయి . మనస్సు , మంత్రములు దైవంలో విలీనమైనప్పుడు సాధకుడికి సమాధి స్థితి కలుగుతుంది . ఇలాంటి సమాధి స్థితిని సాధకుడు పొందటమే మంత్ర సాధన యొక్క అంతిమ ఫలితం అదే మంత్ర సిద్ధి అదే దేవతా దర్శనము గా చెప్పాలి .
ఇలాంటి సమాధి స్థితే సాధకులకు లభిస్తుందో ఆ సాధకునకు ఆ మంత్రం సిద్ధించింది అని చెప్పాలి .సాధకుడిలో అలాంటి సమాధి స్థితి లంబించనిచో ఆ మంత్రం సిద్ధించలేదు అని గ్రహించాలి. అలాంటి స్థితిలో మంత్ర సిద్ధిని పొందడానికి ఏఏ కర్మలను ఆచరించాలి అని పైన చెప్పిన 7 ఏడు ఉపాయాలు లేదా దానికి తగిన కర్మలను ఆచరించి మంత్రసిద్ధికి ప్రయత్నం చేయాలి .
సాధకుడు మంత్రం, దైవం.....ఈ మూడూ ఒకటే అనుభావాభవమే సమాధి అలాంటి సమాధి స్థితిని అనుభవించు సాధకుడు తనకు ఆ మంత్రం సిద్ధి అయింది అని గమనించాలి . అలా సిద్ధి పొందిన మంత్రాన్ని ఉపయోగించి ఎలాంటి కామ్య కర్మలునైనా పొందగలడు అనేది సత్యం అదే మంత్ర సిద్ధి , యోగ సిద్ది , ఆ సాధకుడే యతి అవుతాడు , అవధూత ,
నిజంగా అలాంటి సిద్ధిని పొందిన సాదకుడిలో తన కోరికలు ఏమిటో అనే జ్ఞానం ఉండదు .. ఆ కోరికలపై మక్కవ చూపడు .. ఆ సాధకుడిలో ఆ దేవత ఆనంద నర్తనం చేస్తుంది .. అతడి భార్య పిల్లలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆ దేవత అతడి ప్రమేయం లేకుండానే అతని బాధ్యతని చూసుకుంటుంది .. అది ఓ సచ్చిదానంద స్థితి .. ఆ సాధకుడిలో స్వార్ధ పూరిత భావాలు పూర్తిగా నశించి పోయి నిరంతరం సర్వకాల సర్వావస్థల యందు ఈ సమస్త ప్రకృతితో ఆ దైవాన్ని దర్శిస్తునే ఉంటాడు .. లోకకల్యాణమే అతని కాంక్ష .. సేవ .. ప్రేమ ... ఆనందం.. సృజనాత్మక శక్తి.. అతని హృదయం లో నిరంతరం సౌందర్యం వెదజల్లుతూ ఉంటుంది .. అందుకోసమే తన క్రియాకలాపాలు .. అలాంటి లోకకల్యాణం కోరే సాధకుడి కోరిక ఆ దేవత తప్పకుండా అతి శీఘ్రముగా నెరవేరుస్తుంది .. అదే సిద్ధి .. అదే దాని పూర్తి ఫలం..అతడే సిద్ధుడు .. ఈ విధంగా లోకకల్యాణం కోరే నిస్వార్ధ సాధకుడికి ఏ మంత్రం అయినా సిద్ధిస్తుంది.. అసలు ఆ సాధకుడికి ఏ మంత్రంతోనూ పని ఉండదు .. ఏ దేవత అయినా అతన్ని సదా సర్వదా రక్షిస్తుంది.. తన వెంటే ఉంటుంది .. ఇది సత్యం .. పరమ సత్యం .. ఇందులో ఏ సందేహమూ లేదు .. అనుమానం లేదు.. ఇదే అనుభవ వేద్యం !! ఎందరో మహానుభావులు , యతులు , సిద్ధ పురుషులు ఇలా ఎన్నో ఎన్నో ఈ చరిత్రలో .. ఇలాంటి సిద్ధియే మంత్ర సిద్ధి అని ప్రతీ సాధకుడు గమనించండి .. గ్రహించాలి.

### అందరిపై ఆంజనేయుడి ఆశీస్సులు ఉండాలి

**- నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి**

**- 3వ డివిజన్ మైపాడు గేట్ వద్ద వైభవంగా అభయ ఆంజనేయ పునఃవిగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం**



**నెల్లూరు సిటీ(మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం 3వ డివిజన్‌లో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. స్థానిక టీడీపీ నాయకులు, అర్చకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అభయ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అభయ ఆంజనేయస్వామి చల్లని దీవెనలు, ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు...ఆయూర్ ఆరోగ్యాలు..అష్టైశ్వరాలతో జీవించాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

### ఎండ తీవ్రత... కరెంటు కోతలతో ఇక్కట్లు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** భానుడి భగభగలతో ఎండ తీవ్రత 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉంటుంది. ఇది చాలా దున్నట్లు అడపాదడపా సాధారణ కోత అంటూ కరెంటు ఓ గంటకు పైగా ఉంటూ ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అనంతసాగరం మండలంలోని కరెంటు కోత తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తుంది. సమయం సందర్భం అని లేకుండా ఇటువంటి విద్యుత్ పనులు జరగకపోయినా రోజులో పలుమార్లు కరెంటు పోతున్న నేపథ్యంలో మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాలిలో తీవ్ర ఆర్ధత ఉంటూ ఉన్న నేపథ్యంలో శరీరం నుండి నీరు చమట రూపంలో వెళ్ళిపోతూ నిరసించి పోతున్నారు.పలువురు వృద్ధులు స్వల్ప అస్వస్తలకు గుర్రై స్థానిక వైద్యశాలకు పరుగులు తీస్తున్నారు. కరెంటు కోత ఓ నిర్ణీత సమయానికి కట్టుబడి చేపట్టాలని ప్రజలు సర్వత్ర కోరుతున్నారు.

### కలువాయి మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



**కలువాయి, (మేజర్న్యూస్)జూన్ 1 :** హనుమజ్జయంతిని పురస్కరించుకొని రాజుపాలెం సమీపంలోని పరమానంద ఆశ్రమంలోని భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వామికి అభిషేకం స్తపన ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా రాజుపాలెం గ్రామానికి చెందిన ముక్కు ఆనంద్,ప్రసన్న దంపతులు వ్యవహరించారు.

# భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకే కౌంటింగ్ ఏర్పాట్లు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**

**-ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాట్లు పరిశీలన**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకే కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ తెలిపారు. శనివారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.తొలుత ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్, మీడియా సెంటర్, పబ్లిక్ రిప్రెజెంటేటివ్ రూమును పరిశీలించారు. అనంతరం కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. మీడియా, కౌంటింగ్ సిబ్బంది భోజన ఏర్పాట్లు, మౌలిక వసతులు, పార్కింగ్ ప్రదేశాల్లో చేపట్టిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం బయట ప్రధాన మార్గంలో, పార్కింగ్ ప్రదేశాల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ చేపట్టిన ఏర్పాట్లు దాదాపుగా పూర్తికావచ్చాయని చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు కూర్చునేందుకు కౌంటింగ్ కేంద్రంలో రెండు పబ్లిక్ రిప్రెజెంటేటివ్ రూములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 14 టేబుళ్లలో ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేశామని, రౌండ్ల వారీగా ఫలితాలను అబ్జర్వర్ ఆమోదం మేరకు ప్రకటిస్తామన్నారు. జిల్లాలో అత్యధికంగా ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాలకు ఎక్కువగా 24 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని, నెల్లూరు సిటీకి తక్కువగా 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను పక్కాగా చేపడుతున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ, కోవూరు, నెల్లూరు రూరల్ రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, ఏఎస్పీలు సౌజన్య, శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు తదితరులున్నారు.

# కౌంటింగ్ కేంద్రాలలో...విద్యుత్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు

**- మూడు షిఫ్ట్ లలో సిబ్బంది డ్యూటీ లో ఉంటారు**

**- ప్రియదర్శిని కళాశాలలో విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించిన ఆ సంస్థ చైర్మన్ సంతోష్ రావు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ఈనెల నాలుగో తేదీన ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష రావు తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఆయన జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించారు.స్ట్రాంగ్ రూమ్స్,కౌంటింగ్ కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని స్ట్రాంగ్ రూమ్స్ కు, కౌంటింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపారు. ఎస్పీడిసియల్ అన్ని జిల్లాలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు షిఫ్ట్ లలో మా సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.నెల్లూరు జిల్లా కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని కాలేజ్ నందు ఏర్పాట్లు చాల చక్కగా చేశారని చెప్పారు. 220 కె.వి.సబ్ స్టేషన్స్, 132 కె.వి.సబ్ స్టేషన్స్, 33 కె.వి.సబ్ స్టేషన్స్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్థాయి అధికారులను డ్యూటీ లలో ఉంచుతున్నామని , ఎక్కడ విద్యుత్ పరంగా చిన్న సమస్య కూడ తలెత్తకూడదని ఆదేశాలు ఇచ్చామన్నారు. అలాగే వినియోగదారులకు కూడా అంతరాయరహిత విద్యుత్ ను అందించమని ఆదేశించానన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వివిజయన్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్పొరేట్ ఆఫీస్ గంగాధర్ రెడ్డి ,నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్,భాను నాయక్ , అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి



**-హిందూ చైతన్య వేదిక.**

నెల్లూరు (మేజర్ న్యూస్ ) ఈనెల 2వ తేదీ ఆదివారం నెల్లూరు నగరంలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరగబోయే శ్రీ హనుమ భక్త శోభాయాత్రను జయప్రదం చేయాలని హిందూ చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మూలపేటలోని కోనేటిమిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధికి, కార్యసిద్ధికి, స్వామి భక్తికి, పరాక్రమానికి, హనుమంతుడు నిదర్శనమని, హనుమంతుని యొక్క గుణగణాలను సమాజం పునికిపుచ్చు కోవాలనే సదాశయంతో హనుమాన్ శోభాయాత్రలను, ఆయన భక్తులను సమీకరించుకొని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్నామని తెలియచేసారు. గతంలో నిర్వహించిన శోభాయాత్రలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అదేవిధంగా ఈ ఏడాది కూడా జూన్ 2వ తేదీ ఆదివారం నాడు సాయంత్రం మూడు గంటలకు నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ఈ శోభాయాత్ర మొదలై కె.వి.ఆర్ పెట్రోల్ బంక్, ఆర్టీసీ బస్టాండ్, మద్రాస్ బస్టాండ్, వి.ఆర్.సి సెంటర్, గాంధీబొమ్మ శివాజీ సెంటర్, ఏసీ సెంటర్, కనకమహల్ మీదుగా బోసు బొమ్మ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్ పేటలోని ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాల వరకు ఈ శోభాయాత్ర సాగుతుందని, నెల్లూరు ప్రజలు, హనుమ భక్తులు, హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా ద్విచక్ర మోటారు వాహనాలతో శోభాయాత్రలో పాల్గొనాలని తెలిపినారు, ఈయాత్రలో పాల్గొన్న భక్తులు చివరిగా ఆర్ ఎస్ ఆర్ ఎం హై స్కూల్ లో అయోధ్య నుండి తీసుకువచ్చిన ప్రతిమలతో ఏర్పాటు చేసివున్న శ్రీరామ దర్బార్ ను సందర్శించి, స్వామి వార్ల ప్రసాదాలు స్వీకరించి, శ్రీ హనుమ భక్త శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు నాగ శ్రీనివాస్, కాకు మురళి రెడ్డి, జిల్లా కన్వీనర్ పీ.జీ మహేష్, సోలేటి వెంకటేశ్వర్లు, సాయి శ్రీనివాస్, పి ఎన్ వి సాయి, పువ్వాడి శంకరయ్య, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.